## స్టాఫ్‌నర్స్ జేఏసీ పోరాట ఫలితమే అదనపు పోస్టులు

కవాడిగూడ, డిసెంబర్ 17: స్టాఫ్ నర్స్ జేఏసీ పోరాటం ఫలితంగానే 7031 పోస్టులకు ప్రభుత్వం స్పందించి గ్రీన్ సి గ్నల్ ఇచ్చిందని స్టా ఫ్ నర్స్ జేఏసీ రాష్ట్ర నాయకుడు బొల్లెపాక వెంక టేశ్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ధర్నాచౌక్‌లో విలేకరులతో మాట్లాడు తూ రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న స్టాఫ్ నర్స్ పోస్టుల భర్తీ కోసం మొదటగా రాష్ట్ర ప్రభుత్వం 5204 పోస్టులకు నోటిఫికే షన్ ఇవ్వగా అదనంగా మరో 1827 పోస్టులకు ఫైనాన్షియల్ అప్రూవల్ ఇచ్చిం దని తెలిపారు. మొదట నోటిఫికేషన్ ప్రకటించిన పోస్టులతో పాటు ఫైనాన్షి యల్ అప్రూవల్ వచ్చిన పోస్టులను ఒకే సిలబస్ పరీక్ష విధానం ఉన్నందున మరోసారి నోటిఫికేషన్ ఇవ్వడం వల్ల నర్సింగ్ అభ్యర్థులకు ఆర్థికంగా మానసి కంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందని అన్నారు. అందుకోసం మొత్తం పోస్టులను కలిపి రిజల్ట్ ప్రకటిం చాలని అనేక దఫాలుగా పోరాటాలు చేశామని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్ర భుత్వం స్పందించి మొత్తం పోస్టులకు రిజల్ట్ ప్రకటించినందుకు ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలి యజేశారు.

# సమస్యల పరిష్కారానికి కృషి



నల్లకుంట సిటిజన్స్ అసోసియేషన్ సమావేశంలో మాట్లాడుతున్న రమేశ్‌నాయుడు

అంబర్‌పేట, డిసెంబర్ 17: సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ముందుకు రావాలని ఎలక్షన్ కమిషన్ రిటైర్డ్ ఆఫీ సర్, ఎన్సీఏ సలహాదారుడు రమేశ్‌నాయుడు అన్నారు. ఆది వారం నల్లకుంట క్షత్రియ టవర్స్ లో భవానీ రామశంకర్ అధ్యక్షతన నల్లకుంట సిటిజన్స్ అసోసియేషన్ సమావేశం జరిగింది. దీనికి హాజరైన రమేశ్‌నాయుడు మాట్లాడుతూ నల్ల కుంటలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం అందరూ కలిసి రావాలని కోరారు. ఎన్సీఏ అధ్యక్షుడు మోహన్‌రావు మాట్లా డుతూ సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేస్తున్నార న్నారు. ఎన్సీఏ ఉపాధ్యక్షుడు రాజీవ్ అసోసియేషన్ పని వివ రిస్తూ సూచనలు చేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. రిటైర్డ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, వాకర్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మోహన్‌రావు అధ్యక్షుడిగా, మోహన్ నాయుడు ప్రధాన కార్యదర్శిగా, శ్రీనివాసరావు కోశాధికారిగా, వీరయ్య నిర్వహణ కార్యదర్శిగా మరోసారి ఎన్నుకున్నారు. సలహాదారులుగా రామకృష్ణారావు, రమేశ్ నాయుడు, డాక్టర్ జయసూర్య, కొండారెడ్డి నియమితుల య్యారు. ఉపాధ్యక్షులుగా వినోద్‌నాయుడు, కృష్ణబాబు, సువాస్, నందకుమార్, కిషన్‌రావు, సాంబయ్యలతో పాటు 9 మంది ఉపాధ్యక్షులుగా, వేణుగోపాల్, అశ్విన్, హర్ష, వెంక టస్వామి, సురేశ్, రవికుమార్, సత్యనారాయణ, కిరణ్, సునీ ల్‌లతో పాటు ఆరుగురు సహాయ కార్యదర్శులుగా, శివకు మార్, గోపాల్, సోమశేఖర్, సుశీల్‌లతో పాటు 123 మందిని సభ్యులుగా ఎన్నుకున్నారు.

## అఫ్జల్ షరీఫ్ నవాబ్‌కు అభినందనలు



ఇటీవల జరిగిన శాసన సభ ఎన్నికల్లో తన విజయానికి సహకరించిన వ్యాపారవేత్త అఫ్జల్ షరీఫ్ నవాబ్‌ను ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఆదివారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల సమయంలో బెంగూళురు నుంచి కుటుంబంతో సహా వచ్చి బీఆర్‌ఎస్‌కు అండగా నిలువడంతోపాటు స్థానికంగా తన గెలుపునకు కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్‌ఎస్ నాయకులు శ్యామ్‌సుందర్, అస్లాం, అంజాద్ పాల్గొన్నారు. –ముషీరాబాద్, డిసెంబర్ 17:

## బీహార్ తరహాలో కులగణన చేపట్టాలి


మాట్లాడుతున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు సత్యం

కాచిగూడ,డిసెంబర్ 17: బీహార్ తరహాలో కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం డిమాండ్ చేశారు. ఆదివారం కాచిగూడలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కుల గణన చేపట్టడం ద్వారా ఆయా కులాల ఆర్థిక, సామాజిక పరిస్థితులు స్పష్టంగా తెలుస్తాయన్నారు. కుల గణన చేయాలని 16 రాజకీయ పార్టీలు మద్దతు పలికాయని, స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు గడిచినప్పటికి బీసీలకు ప్రజాస్వామ్యబ ద్ధంగా విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాల్లో న్యాయం జరగడంలే దన్నారు. కులగణన చేయాలని ఇప్పటికే ఐదు రాష్ట్రాలు అసెంబ్లీలో తీర్మానం చేసినట్లు గుర్తుచేశారు. కులగణన విషయంలో కేంద్ర ప్రభుత్వం మొద్దు నిద్ర ప్రదర్శిస్తుందన్నారు. కార్యక్రమంలో సురేశ్, కిరణ్, పండరినాథ్, జయరాజ్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకలకు ఏర్పాట్లు

చిక్కడపల్లి,డిసెంబర్17: నగరంలో ప్రసిద్ధి చెందిన గోల్కొండ చౌరస్తాలోని హెబ్రోన్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించేం దుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా హెబ్రోన్ చర్చిలో చర్చి చైర్మన్ జోసెఫ్ కురియన్,ప్రధాన కార్యదర్శి రాగి పీటరాచారి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించేం దుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. క్రిస్మస్ సందర్భంగా దేశ వ్యాప్తంగా క్రైస్తవ సోదరలు హాజరవుతారని వివరించారు. పూనేకు చెందిన దైవ సేవకులకు చోహాన్ ప్రత్యేక అతిథిగా హాజరై దైవ సందేశాన్ని అందిస్తారని తెలిపారు. హెబ్రోన్, హెర్మోన్ ప్రాంగణంలో వేలాది మంది ప్రార్థనలు చేయడానికి అనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరిం చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న హెబ్రోన్ చర్చి అనుబంధ సంస్థలు, చర్చిల్లో క్రిస్మస్ పండుగను ఘనంగా జరపుకోవాలని పిలుపునిచ్చారు.

## డివిజన్ సమస్యలు పరిష్కరిస్తా

కాచిగూడ,డిసెంబర్ 17: చెప్పల్‌బజార్,మోతీమార్కెట్, లింగంపల్లి, బాలప్పబాడ బస్తీలలో కాచిగూడ కార్పొరేటర్ ఉమా రమేశ్‌యాదవ్ ఆదివారం పాదయాత్ర చేసి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్‌లో పాడైన చేతి పంపులను బాగుచేయించి వాడుకలోకి తీసుకురానున్నట్లు తెలిపారు. ఈ కా ర్యక్రమంలో రమేశ్‌యాదవ్, సుభాశ్‌పటేల్, సంతోష్, భీంరాజ్, రవి యాదవ్, మల్లికార్జున్, బాలప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.


చేతిపంపును పరిశీలిస్తున్న
కార్పొరేటర్ ఉమా రమేశ్‌యాదవ్,తదితరులు

## పర్యావరణాన్ని కాపాడుకోవాలి


మాస పత్రికను ఆవిష్కరిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

చిక్కడపల్లి,డిసెంబర్17 : భావితరాల మనుగడ కోసం ప్రతి ఒక్కరూ విధిగా పర్యావరణ భావాజాలాన్ని అలవర్చుకో వాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో రూపొందించిన 'ఎన్విరాన్‌మెంట్ యాక్టివిటిస్ట్' అనే మాస పత్రికను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ భావాజాలంతో ఒక ప్రత్యేక మాస పత్రికను తీసుకురావడం అభినందనీయమన్నారు. కార్యక్ర మంలో పత్రిక సంపాదకులు, ఎన్విరాన్‌మెంట్ కౌన్సిల్ వ్యవ స్థాపక అధ్యక్షుడు రంగయ్య, సీనియర్ పాత్రికేయుడు సతీశ్ ముదిరాజ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన కర్ణాటక ఫుడ్ ఫెస్టివల్

కాచిగూడ,డిసెంబర్ 17: కాచిగూడ డివిజన్ బర్కత్‌పుర లోని నృపతుంగ పాఠశాలలో నిర్వహించిన వివిధ వంటకా లతో తయారుచేసిన కర్ణాటక ఫుడ్ ఫెస్టివెల్ అందరిని ఎంత గానో ఆకట్టుకుంది. ఈ ఫుడ్‌ఫెస్టిల్‌ను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, కాచిగూడ కార్పొరేటర్ ఉమా రమేశ్‌యాదవ్ ప్రారంభించారు. అనంతరం కేంద్రమంత్రి మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదా యాల వంటకాలలో కన్నడీయులకు మాత్రమే ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక శిక్షణ సమితి అధ్యక్షుడు సుదేంద్ర కులకర్ణి, కార్యదర్శి ముకుంద్ కులకర్ణి, కర్ణాటక సాహిత్య మందిర్ అధ్యక్షుడు విఠల్‌జోషి, ప్రతినిధులు నర్సింహమూర్తి,డాక్టర్ గౌతంరావు, కన్నె రమేశ్‌యాదవ్,తది తరులు పాల్గొన్నారు.


ఫుడ్ ఫెస్టివల్‌లో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

## బహుముఖ ప్రజ్ఞాశాలి అక్షయ్ కుమార్‌దత్



సంస్మరణ సభలో మాట్లాడుతున్న సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బి.వి.రాఘవులు

చిక్కడపల్లి, డిసెంబర్ 17: బహుముఖ ప్రజ్ఞాశాలి దత్ మరణం ప్రజా ఉద్యమాలకు లోటు అని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యూ టీఎఫ్)ఆధ్వర్యంలో యూటీఎఫ్ సీనియర్ నాయ కుడు అక్షయ్‌కుమార్ దత్ సంస్మరణ సభను ఆది వారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదర్శ ఉపాధ్యాయుడు,అంకిత భావం కలిగిన నాయకుడు అక్షయ్‌కుమార్ దత్ అని అన్నారు. ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ గొప్ప మానవతావాది దత్ అని పేర్కొ న్నారు. యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య అధ్య క్షతన జరిగిన ఈ సదస్సులో ప్రొఫెసర్ నాగేశ్వర్, వెంకట్, చావ రవి, దత్ భార్య లలిత పాల్గొన్నారు.

## కోట్లాది రూపాయలతో అంబర్‌పేట అభివృద్ధి

కాచిగూడ,డిసెంబర్ 17: పదేండ్లలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేసిన వివిధ రకాల సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రజలు సద్విని యోగం చేసుకున్నారని బీఆర్‌ఎస్ సీనియర్ నాయ కుడు గోనె ప్రదీప్‌రావు అన్నారు. ఆదివారం విలేకరు లతో ఆయన మాట్లాడుతూ కేవలం ఐదేండ్లల్లోనే ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ కోట్ల రూపాయలతో అంబ ర్‌పేట నియోజకవర్గాన్ని అన్ని రంగాలను అభివృద్ధి చేశాడని, అందుకే మరోసారి రాజకీయాలకతీతంగా ప్రజలు గెలిపించారని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో రవి, రాజేశ్, అరుణ్, బాబురావు, వెంక టయ్య, శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకుడు ప్రదీప్‌రావు

## నేడు వీరభద్రస్వామి కల్యాణం

కర్మాన్‌ఘాట్‌లోని ఏపీఆర్ గార్డెన్స్‌లో సోమ వారం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించే శ్రీ వీరభద్రస్వామి కల్యాణా నికి రాజకీయాలకతీతంగా ప్రజలు హాజరై దర్శించు కోవాలని శ్రీ వీరభద్రస్వామి సేవా సమితి ప్రధాన కార్యదర్శి కాసుల వినోద్ విజ్ఞప్తి చేశారు.ఆదివారం కాచిగూడలో ప్రముఖ సంఘసేవకులు వీరభద్ర



స్వామి కల్యాణ మహోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరిం చారు. చక్రపాణి, ప్రకాశ్, మధుసూదనచారి, మాద వ్‌చారి పాల్గొన్నారు. –కాచిగూడ,డిసెంబర్ 17: